నాణ్యమైన విద్యతోనే దేశాభివృద్ధి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

గూడూరు: నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న హుస్సేన్‌నాయక్

గూడూరు/మహబూబాబాద్ రూరల్, నవంబర్14: నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే దేశాభివృద్ధి జరుగుతుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌళిక వసతులు, విద్యార్థులకు అందుతున్న వనరులు, మధ్యాహ్న భోజనం, సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బాలల దినోత్సవంలో పాల్గొని అనంతరం విలేకరులతో మాట్లాడారు. తాను ఇదే పాఠశాలలో చదివానని, నాడు 1500కు పైగా విద్యార్థులు ఉండేవారని, నేడు 150 మంది కూడా లేరన్నారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందితే విద్యపై ఆసక్తి చూపుతారని తెలిపారు. స్కూల్‌లో కొన్ని సదుపాయాలు లేవని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఎస్టీ విద్యార్థుల కోసం మరిన్ని సదుపాయాలు, విద్యావనరులు కల్పించాల్సిన అవసరం ఉన్నదని, తండాలు, గూడేల్లోని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, రాంబాబు, శ్రీనివాస్, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్ సందర్శించారు. పాఠకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పోను పిలిపించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్

సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘ నాయకులు, ఎన్నికైన సభ్యులు

తొర్రూరు, నవంబర్14: విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీఆర్‌వీకేఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహబూబాబాద్ రీజినల్ నాయకుడు మోడం వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ స్థాయి సర్వసభ్య సమావేశం, కమిటీ ఎన్నికల్లో ఆయన మాట్లాడారు. మెరుగైన పీఆర్సీ, సింగిల్ మాస్టర్ స్కేల్, ప్రమోషన్లు ఇప్పించిన ఘనత టీఆర్‌వీకేఎస్‌కే దక్కిందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా సీహెచ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నాగమల్లు, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్సూర్, డివిజన్ అడిషనల్ సెక్రటరీగా విద్యారెడ్డి, తొర్రూరు డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా మోడం వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వీరాందాస్‌గౌడ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఎండీ అక్బర్, రామ్‌రెడ్డి, మహబూబాబాద్ రీజినల్ నాయకులు రవికుమార్, రవీందర్, మల్లారెడ్డి, నీలం శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గులాం రబ్బానీ, వరంగల్ జిల్లా రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు రాజ నరేందర్, రమేశ్‌బాబు, భూపాలపల్లి అధ్యక్ష, కార్యదర్శులు హరిప్రసాద్,అక్రముద్దీన్, వివిధ డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

కాల్వలో పడిన ఆటో.. ఇద్దరికి గాయాలు

నర్సింహులపేట, నవంబర్ 14: అదుపు తప్పి కాల్వలో ఆటో బోల్తా పడడంతో ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని జాతీయ రహదారిపై గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. చిల్లంచర్ల గ్రామానికి చెందిన రామ్మూర్తి, మురళి ఆటోలో మరిపెడ నుంచి చిల్లంచర్లకు వెళ్తున్న క్రమంలో అదుపు తప్పి ఎస్సారెస్పీ కాల్వలో పడడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను మరిపెడ దవాఖానకు తరలించారు.

'మా కుటుంబానికి రక్షణ కల్పించాలి'

వివరాలు తెలుపుతున్న బాధితురాలు రాధిక

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14: తమపై మారణాయుధాలతో దాడి చేస్తున్నారని, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని బాధిత కుటుంబ సభ్యులు శోసకండ్ల రాధిక, వెంకటాద్రి, రమేశ్ కోరారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వారు నిరసన తెలిపి మాట్లాడారు. 'కేసముద్రంలోని 262 సర్వే నంబర్‌లో మాకు 20 గుంటల భూమి ఉన్నది. దాని పక్కనే ఉన్న కుంచాల పుల్లయ్య మా భూమి నంబర్‌లతో ఓ రౌడీషీటర్‌కు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించాడు' అని తెలిపారు. దీంతో వారు తరచుగా తమ భూమి వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని, బుధవారం భూమి వద్దకు మారణాయుదాలతో వచ్చి పెద్ద ఎత్తుగా గొడవ చేసి, మహిళలు అని చూడకుండా దాడి చేసి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించారని పేర్కొన్నారు. 'వారి నుంచి మాకు ప్రాణహాని ఉన్నది. అధికారులు రక్షణ కల్పించాలి' అని కోరారు. ఈ దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, శుక్రవారం ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

ఒకరు మృతి

మరిపెడ, నవంబర్ 14: ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం రాత్రి ఎల్లంపేట స్టేజివద్ద జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన బొమ్మన రాము (40) ఇటీవల హైదరాబాద్‌లో ఉంటున్నాడు. స్వగ్రామానికి బంధువుల దశదిన కర్మకు హాజరై తిరిగి బైక్‌పై హైదరాబాద్‌కు వెళ్తుండగా ఎల్లంపేట స్టేజివద్ద ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాము అక్కడిక్కడే మృతి చెందాడు.

ఉరేసుకొని యువకుడు..

కార్తీక్(ఫైల్)

తొర్రూరు, నవంబర్ 14: ఉరేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన తొర్రూరులో గురువారం జరిగింది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన కల్యాణపు కార్తీక్ (34) కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు చీరుతో ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm

NTW-450

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఘనంగా బాలల దినోత్సవం

- జిల్లాలోని పాఠశాలల్లో మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి నివాళి
- జాతీయ నేతల వేషధారణలో అలరించిన విద్యార్థులు
- పలు స్కూళ్లలో స్వయంపాలన దినోత్సవం
- ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించిన హెచ్ఎంలు

డోర్నకల్: మన్నెగూడెంలో డిప్యూటీ సీఈవో నర్మదను సన్మానిస్తున్న ఎంఈవో లక్ష్మా, హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్/ డోర్నకల్/గార్ల/ ఇనుగుర్తి/ దంతాలపల్లి/ నెల్లికుదురు/ పెద్దవంగర/ తొర్రూరు/మరిపెడ/ కేసముద్రం/ కొత్తగూడ/ నర్సింహులపేట, నవంబర్ 14: బాలల దినోత్సవాన్ని జిల్లాలోని పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో మాజీ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇంకొన్ని పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారికి క్రమశిక్షణతో కూడిన విద్య అందించి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలని ప్రముఖులు సూచించారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఏ-1, ఎస్ఏ-1 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుతులు అందించారు. మరిపెడలోని మోడల్‌స్కూల్‌లో ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నర్సింహులపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ముగ్గురు విద్యార్థులు మద్యం మత్తులో ప్రిన్సిపాల్‌తో అమర్యాదగా ప్రవర్తించడంతోపాటు పాఠశాల కిటికి అద్దాలు పగులగొట్టారు. గొడవ చేయడంతో ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి ఫిర్యాదు మేరకు తల్లిదండ్రులను పిలిపించి విద్యార్థులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు.

మహబూబాబాద్ రూరల్: స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

తొర్రూరు: వికాస్ హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు, నవంబర్ 14: మండలంలోని జయ్యారం, మన్నెగూడెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయి. మహేశ్‌కు రూ.18వేలు, స్వరూపకు రూ.43,500 మంజూరవగా గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయుడు బీ వెంకట్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సునీత, నాయకులు వెంకన్న, సోమయ్య, ఉమ ఉన్నారు.

515 కిలోల గంజాయి దహనం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14: జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 24 కేసుల్లో సీజ్ చేసిన 515 కిలోల గంజాయిని గురువారం కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ ఊర్సు గుట్టలో దహనం చేసినట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ తెలిపారు. ఏఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14: మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని దైవకృప ఆశ్రమంలో నిర్వహించిన మహిళా కట్టుమిషన్ శిక్షణ పొందిన వారికి ఆయన సర్టిఫికెట్లు అందించి అనంతరం మాట్లాడారు. మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వివిధ వ్యాపారాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మార్నేని శ్రీదేవీరఘు, నాగలక్ష్మి, దివ్య, సుజాత, శ్రీలత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

అనారోగ్యంతో రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి

కేసముద్రం, నవంబర్ 14: కేసముద్రం రైల్వేస్టేషన్‌లో గూడూరు మండలంలోని రాజన్‌పల్లికి చెందిన ధరావత్ రవీందర్ (27) అనారోగ్యంతో మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్‌రాజ్ గురువారం తెలిపారు. రాజు కొన్ని రోజులుగా టీబీతో బాధపడుతున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూర్‌లో ఓ దవాఖానలో చికిత్స పొంది వస్తూ రైల్వేస్టేషన్‌లో దిగి బయట కిందపడి మృతి చెందాడు. రవీందర్ భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

దంతాలపల్లి, నవంబర్ 14: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులను వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి విద్యారంగ అంశాలపై మాట్లాడిన తీరును పుస్తకరూపంలో ముద్రించిన పుస్తకాలను గురువారం మండల కేంద్రంలో జంగయ్య అవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోమశేఖర్, మురళీకృష్ణ, నాగమల్లయ్య, యాకయ్య, వంశీకృష్ణ పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

నర్సింహులపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఆజాద్ చంద్రశేఖర్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14 : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేవిధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని డీఈవో రాజేశ్వర్ అన్నారు. గురువారం కంబాలపల్లి జడ్పీ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో పరిశుభ్రత వాతావరణం కల్పించాలన్నారు. హెచ్ఎం విష్ణువర్ధన్, శ్రీధర్, శ్రీనివాస్, తిరుపతి, సతీశ్, వీరభద్రం పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నర్సింహులపేట: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సరైన రీతిలో ప్రణాళికతో చదివేలా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రతిరోజు పరీక్షలకు సంబంధించిన అంశాలను బోధించాలని సూచించారు. ఎంఈవో బీ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూ నాయక్

కురవి/ మరిపెడ/మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14: కందికొండ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం జాతర పనులను వారు పరిశీలించి మాట్లాడారు. భక్తులు అధిక సంఖ్య లో వస్తాని, ట్రాఫిక్ రూల్స్ పాత పద్ధతిలో అమలు చేయాలని సూచించారు. తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మాజీ జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ సుధాకర్ పాల్గొన్నారు. అదేవిధంగా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇన్ఫోసిస్ సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితలక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే నేడు జాతరకు మానుకోట నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీపో మేనేజర్ శివప్రసాద్ ప్రకటనలో తెలిపారు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ. 30టిక్కెట్ చార్జీలు ఉంటాయని, ఉదయం ఐదు నుంచి సాయంత్రం 7 గంటల వరకు సర్వీసులు ఉంటాయన్నారు.

20 వరకు పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14: పారా మెడికల్ కళాశాలల్లో ఈ నెల 20 వరకు ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు జిరాక్స్‌లతో సకాలంలో అప్లై చేయాలన్నారు. సమాచారం కోసం ప్రభుత్వ వైద్యకళాశాలలో సంప్రదించాలన్నారు.

టీచర్ల హామీలను విస్మరించిన ప్రభుత్వం

ఎంపీడీవో వీరబాబుకు వినతిపత్రం ఇస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో టీచర్లకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. గురువారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన పది జిల్లాల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చిన రీతిలో పాలన సాగిస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న మెడికల్, సరేండర్, జీపీఎఫ్ బిల్లులు, సీపీఎస్ రద్దుపై నోరు మెదపడం లేదన్నారు. వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బలాష్టి రమేశ్, డీ శ్రీనివాస్, కవిత, భోగేశ్వర్, విష్ణువర్ధన్, వేణు గోపాల్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సర్వే టీచర్లపై ఒత్తిడి తగ్గించాలి

కురవి/మహబూబాబాద్ రూరల్: సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న టీచర్లపై ఒత్తిడి తగ్గించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బాబురావు అన్నారు. గురువారం ఎంపీడీవో వీరబాబుకు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఉండేలా చూడాలన్నారు. నాయకులు విద్యాసాగర్, మనోహర్ పాల్గొన్నారు. అదేవిధంగా సర్వేలో ఉన్న తాధికారుల ఆదేశాలతో ఎన్యుమరేటర్లు మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకాబద్రినారాయణ అన్నారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. టీచర్లకు కాజువల్ లీవ్‌లు, సర్వే నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

చిన్నగూడూరు, నవంబర్ 14: వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు గురువారం భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ.. కలెక్టర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఏపీవో మాధవి, ఏపీఎం పాపయ్య, సిబ్బంది ఉన్నారు.

దాడులు హేయమైన చర్య

మహబూబాబాద్ రూరల్: వికారాబాద్ కలెక్టర్, ఇతర అధికారులపై దాడులు హేయమైన చర్య అని జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వడ్డేబోయిన శ్రీనివాస్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల కోసం పని చేస్తున్న ఉద్యోగులపై దాడులు చేయటం సరి కాదన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎండీ రఫీ, భగవాన్‌రెడ్డి, సురేశ్, పవన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాగుపై మినీ రిజర్వాయర్ నిర్మించాలి

కొత్తగూడ, నవంబర్ 14: గంగారం మండలంలోని పుట్టలభూపతి, తిరుమలగండి గ్రామాల పరిధిలోని పందిపంప్పుల వాగుపై మినీ రిజర్వాయర్ నిర్మించాలని తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మినీ రిజర్వాయర్ నిర్మిస్తే ఈ ప్రాంతంలోని భూములన్నీ సాగులోకి వస్తాయన్నారు. సమావేశంలో సిద్ధబోయిన సంజీవ, అల్లెం జంపయ్య, బూర్క పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

ఎమ్మెల్యే మురళీనాయక్

ఇనుగుర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్/ ఇనుగుర్తి/నెల్లికుదురు, నవంబర్ 14: జిల్లాలోని విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్తి గార్డెన్‌లో మానుకోట డివిజన్ పరిధిలోని విద్యుత్ పొదుపు, భద్రత, ప్రమాదాల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డివిజన్ పరిధిలోని కొన్ని గ్రామాల్లో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని, తండాల్లో అర్ధరాత్రి కరెంట్ తీసేస్తున్నారని, వెంటనే కరెంట్ రాకపోవడంతో కిందిస్థాయి హెల్పర్, లైన్‌మెన్లకు తండావాసులు ఫోన్ చేస్తే ఎత్తడంలేదని, దీంతో డైరెక్టుగా ఎమ్మెల్యేకు ఫోన్ చేసి అడుగుతున్నారని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం వదిలి చిన్న సమస్యలైనా వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా పని చేస్తే సమస్యలు ఉండవన్నారు. ఎస్ఈ నరేశ్, డీఈ విజయ్‌కుమార్, సునీత, పెద్దిరాజు, ఏఈలు, లైన్‌మెన్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కొనుగోలు కేంద్ర నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నెల్లికుదురుతో పాటు రామన్నగూడెం, కాచికల్, బ్రాహ్మణ కొత్తపల్లి, మునిగలవీడు గ్రామాల్లో నెల్లికుదురు పీఏసీఎస్, మండల మయూరి సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6 కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయా సొసైటీల చైర్మన్లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు తమ సమస్యలు పరిష్కరించాలని, మండల కేంద్రంలో సర్వే నంబర్ 317, 14లోని ప్రభుత్వ భూమిని దళారుల నుంచి కాపాడి ఇంటి స్థలంలేని పేదలకు పంచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సొసైటీ చైర్మన్లు కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, గుండా వెంకన్న, తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, ఏడీఏ శ్రీనివాస్, ఆడిటర్ ఆనంద్ బాబు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కాంటాలను వెంటనే ప్రారంభించాలి: డీఏవో

దంతాలపల్లి, నవంబర్ 14: తేమశాతం, నాణ్యతా ప్రమాణాలున్న వడ్లను వెంటనే కాంటాలు పెట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం బొడ్లాడలో వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడే వరికోత మిషన్ యజమానులతో మాట్లాడి కోత సమయంలో ఆర్పీఎం 18 నుంచి 20 వచ్చేలా చూసుకొ ని వడ్లు శుభ్రంగా వచ్చేవిధంగా కోతలు జరుపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఏవో వాహిని, ఏఈవోలు దీక్షిత్‌కుమార్, శిరీష పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

గార్ల: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బంది పెట్టొద్దని సీపీఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. గురువారం గార్లలోని పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ